


# మనం
## నల్లగొండ
### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం | 25 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 6


## మన ఉత్పత్తులు – మన గౌరవం భవనం ప్రారంభం

### మహిళా సంఘాల ఉత్పత్తులను పరిశీలించిన మంత్రి జగదీష్ రెడ్డి

**భువనగిరి, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మన ఉత్పత్తులు మన గౌరవం భవనాన్ని ప్రారంభించారు. ముందుగా మంత్రి రిబ్బన్ కట్ చేసి చేనేత ఉత్పత్తుల కేంద్రాన్ని పరిశీలించారు. భవిష్యత్ మొత్తం చేనేత అని , సేంద్రియ ఉత్పత్తుల కేంద్రాన్ని సందర్శించి ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో సేంద్రియ ఉత్పత్తులకున్న డిమాండ్ ను ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మహిళా 6లో...





## అకాల వర్షంతో అపార నష్టం

### వర్షంతో ఆతలాకుతలం : రైతును ముంచిన రాళ్లవాన

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 24 (మనం న్యూస్):** అన్నదాత ఆశలు ఆడియాసలయ్యాయి. పొలాల్లో ఎటు చూసిన అన్నదాతలు అక్రందనే. యాసంగి సీజన్‌లో పులి మీద పుట్రలా తెగుళ్లు ఆకాల వర్షాలు నిండా ముంచాయి. ఈనెల 21 నుంచి జిల్లాలో ఆకాల వర్షాలు కురుస్తుండా బలమైన ఈదురుగాలు పంటలకు ప్రతికూలంగా మారాయి. కల్లాలో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయిపోయింది కొనుగోలు కేంద్రాల్లో రాశులుగా పోసిన ధాన్యం వాన ఉదృతికి కొట్టుకపోయింది. తిరిగి ఆరబెట్టే అవకాశం లేని పరిస్థితిని సృష్టించింది. కొతకు వచ్చిన వ ా మి ం డి క ా య ా లు, ఈదురుగాలులు, వడగండ్ల దెబ్బకు రాలిపోయాయి. ఈదురు గాలుల దాటికి ఇంటి పైకప్పు రేకులు, పశువుల కొట్టాల రేకులు లేచిపోయాయి. వడగళ్లకు పెంకుటిట్లు పూర్తిగా ధ్వ ం స వ ం య్యా ం యి. విద్యుత్ తీగలు తెగి స్తంబాలు కూలి విద్యుత్ అంతరాయం ఏర్పడింది. జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కౌలు రైతు నర్సింగ ఉప్పలయ్య 18ఎకరాల పంట ఈదురు గాలులకు పూర్తిగా ధ్వంసమైంది. అలాగే సైదుల నర్సయ్య, సైదుల కిరణ్‌ల పొలం పూర్తిగా నెలమట్టం అయిందని బాధితులు తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.







## ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్

**సూర్యాపేట ఏప్రిల్ 24 మనం ప్రతినిధి:** జిల్లా నలుమూలలోని ప్రజల నుండి వస్తున్న ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఎస్ వెంకట్రారావు అధికారులను సూచించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించి మట్లాడారు. ఆకాల వర్షాల వలన కల్లాల్లో నున్న ధాన్యం, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో తడిసిన వరి ధాన్యం కొనుగోలుకు ప్రత్యేకంగా చర్యలను తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నష్టపోయిన పంటను అంచనవేసి, ప్రతిపాధనలను పంపాలని అధికారులకు సూచించారు. 33 శాతం కంటే ఎక్కువ పంట నష్టం వాటిల్లిన చోట ఉద్యాన వన, వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు పంట నష్టాన్ని అంచన వేయాలని తెలిపారు. తడిసిన ధాన్యం కొనుగోలుకు సివిల్ సప్లై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణిలో భూసమస్యలపై 20, గ్రామీణాభివృద్ధి 09, ఇతర శాఖలకు సంబంధించి 1 మొత్తం 30 ధరఖాస్తులు వచ్చిన ట్లు పేర్కొన్నారు.

**ఆర్యావైశ్య మహిళా సంఘాలకు అభినందనలు: కలెక్టర్**

ప్రతిఒక్కరు సేవా దృక్పథాన్ని అలవరుచుకోవాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. సోమవారం జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... జిల్లాలో రోజుకురోజు ఎండలు తీవ్రంగా పెరుగుతున్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, చలివేంద్రాలను ప్రజలకు చల్లని త్రాగునీరు, మజ్జీగను, రెండునెలలపాటు అందిస్తున్న ఆర్యవైశ్య మహాళసంఘాన్ని కలెక్టర్ అభినందించారు. అనంతరం నిరుపేద మహిళ రజితకు సంఘం తరుపున కుట్టు మిషన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాశెట్టి అనంతరాములు, మహిళా అధ్యక్షురాలు గుండా శ్రీదేవి, మురళీ, వీరమణి, తదితరులు పాల్గోన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### – జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**భువనగిరి, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ సమస్యలపై ఆమె 28 ఫిర్యాదులను అందుకున్నారు. వాటిలో రెవెన్యూ శాఖ 19, మున్సిపాలిటీ 3, పంచాయతీ శాఖ 2, ఎస్సీ కార్పొరేషన్, ఎక్సైజ్ శాఖ, దేవదాయ శాఖ, ఆర్టీసీ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.నాగేశ్వరావు చారి, కలెక్టరేట్ సూపరిడెంట్ నాగలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## వేసవి కాలం శిక్షణ శిబిరం గోడ పత్రిక ఆవిష్కరణ




**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 24 మనం న్యూస్:** జిల్లా కేంద్రంలోని బాల్ భవన్ నందు వేసవి కాలం చిన్నారులకు శిక్షణ తరగతుల శిబిరం గోడ పత్రికను సోమవారం విద్యాశాఖ అధికారి అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... చిన్నారులలో మానసిక ఒత్తిడిని దూరం చేసేందుకు ఈ లలిత కళల శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగ పడతాయని, లలిత కళలను విద్యార్థులు నేర్చుకోవడం వలన వారిలో సృజనాత్మకత పెంపొందుతుందని, జ్ఞాపక శక్తి మెరుగుపడుతుందని తెలిపారు. విద్యా ఏలాంటిదైనా ఇష్టంగా నేర్చుకుంటే ఆ విద్య ఎప్పటికైన ఉపయోగపడుతుందన్నారు. నృత్యం, డ్రాయింగ్, యోగా, సంగీతం, వాయిద్యం, మెడిటేషన్ వంటివి నేర్పడంజరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాల్ భవన్ సూపరిండెంట్ బండి రాధాకృష్ణ రెడ్డి, సిబ్బంది శ్రవణ్, జనార్థన్,, రాంబాబు, ప్రతాప్, విజయ్, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారి

**తుంగతుర్తి ఏప్రిల్ 24 మనం న్యూస్:**



మండల పరిధిలోని బండరామారం, సూర్య తండా, మంచ్య తండాలలో సోమవారం వ్యవసాయ విస్తరణ అధికారి ల క్ష్మి ప్రసన్న నష్టపోయిన వరి పోలాలను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... సూర్యా తండా, గుట్టకింద తండా, మంచ్య తండా, దుబ్బ తండా, నక్క బిక్షం తండా, బీంలా తండా ధరావత్ తండాలలో సూమారు 400 ఎకరాల పంట నష్టపోయిన ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కో ఆర్డీనేటర్ గడ్డం ఉప్పలయ్య, సర్పంచ్ లకావత్ యాకూ నాయక్, రైతులు నర్సయ్య, లింగయ్య, శంకర్, సూర, లోక్యా, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగు ప్రారంభం

**తిరుమలగిరి ఏప్రిల్ 24 మనం న్యూస్:**



పట్టణంలోని 13వ వార్డులో రెండో విడుత కంటివెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ పత్తపురం సరితలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు, కంటి అద్దాలను అందజేస్తుందని తెలిపారు. దీనిని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, సిహెచ్ఓ బిచ్చ్‌నాయక్, సంధ్యారాణి, నర్సింహరెడ్డి, రమాదేవి, ధనమ్మ, స్వరూప, రజిత, పాల్గొన్నారు.

## సమాజ హితులను సన్మానించిన మంత్రి

**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 24 మనం న్యూస్:** పట్టణంలోని బాల భవన్ ప్రాంగణం



నందు శ్రీవివి రామయ్య ఆదివారం 88వ జన్మదినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... దేశభక్తి, సామాజిక సేవ నరనరాన నింపుకుని, పరులకు సేవ చేయడమే తన ధ్యేయంగా పెట్టుకుని జీవిస్తున్న ఇలాంటి సమాజ హితులను మరిచిపోకుడదని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసి విశ్రాంత ఉద్యోగి దురదృష్టవశాత్తు తన రెండు కాళ్లు కొల్పోయిన గుండా శాంత వెంకటప్పయ్య దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలభవన్ సూపరిండెంట్ బండి రాధకృష్ణ, రమేష్, పాల్గొన్నారు

## రంగమ్మ మృతికి నివాళులు

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్24(మనం న్యూస్):** మండలంలోని పూర్వ తండాలో ఆదివారం



వచ్చిన వాడాగాండ్ల వానకు పిడుగు పాటుతో మరణించిన కేలోతు రంగమ్మ మృత దేహానికి ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మి నర్సయ్య యాదవ్ భౌతికగాయనికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సర్పంచ్ గుగులోతు మాణిక్యం, లోయపల్లి మాజీ సర్పంచ్ వల్లపు గంగయ్య పాల్గొన్నారు.

## గ్రాడ్యూయేషన్ డే కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ

**సూర్యాపేట టౌన్ 24 మనం న్యూస్:** పట్టణంలోని నారాయణ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఈ చాంప్స్ గ్రాడ్యూయేషన్‌డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ నాగభూషణం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ......... విద్యార్థులు తమ లక్ష్య సాధనను ఎల్లప్పుడు మర్చిపోకుండా దానిని సాధించి విద్య నేర్పిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి ఉన్నత శిఖ రాలను అధిరోహించాలని, దేశానికి, మాతృ భూమికి ఎల్లప్పుడు కొంత నిస్వార్థమైన సేవ చేయాలని అన్నారు. అదే విధంగా స్టేజీపై విద్యార్థులు ప్రదర్శించిన ఆట, పాటలు తనను ఎంతగానో ఆకట్టుకున్నట్లు పేర్కొన్నారు. దీంతో పాటుగా ఈ చాంప్స్‌ను పూర్తి చేసుకుని పై తరగతులకు వెళుతున్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గుత్తికొండ రమేష్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పుష్పలత, ఉపాధ్యాయులు నాగమణి, రవిశంకర్, సింధు, హిమబిందు, తదితరులు పాల్గొన్నారు.

**అంగన్‌వాడీలో గ్రాండ్యూయేషన్‌డే**

మండల పరిధిలోని గానుగుబండ అంగాన్‌వాడి కేంద్రంలో




సోమవారం విద్యభాగంగా క్రమాభివృద్ధి గ్రాడ్యూయేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడి టీచర్ మాట్లాడుతూ..... కేంద్రాలలో 3 సంవత్సరాల వయస్సునుండి 5 సంవత్సరాలు పూర్తి చేసుకుని ప్రాథమిక చదువుకు సంసిద్ధమై వెలుతున్న సందర్భంగా పిల్లలు ఇప్పటివరకు నేర్చుకున్న చదువుతోపాటు, ఆటలు, పాటలు, కథల పరంగా ప్రతిభను గుర్తించి వారిని స్టార్స్‌గా ఎంపిక చేసి పత్రాలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్యాం సుందర్, ఉపాధ్యాయులు సరిత, ఫిరోజ్, ముత్తయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తీవ్ర సంక్షోభంలో దేశ రైతాంగం




**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 24 మనం న్యూస్:** దేశ రైతాంగం తీవ్రమైన సంక్షోభంలో ఉందని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షుడు కామ్రేడ్ వేములపల్లి వేంకట్రామయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని కామ్రేడ్ అలుగుబెల్లి వెంకట నరసయ శ్రీల క్ష్మి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి కోటేశ్వర్‌రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... పంట పెట్టుబడికి చేసిన అప్పును తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, పంటలకు సరైనా గిట్టుబాటు ధరలు లేక అప్పులపాలుఅవుతున్నారని, ఎంఎస్‌పిని చట్టబద్ధం చేయాలని రైతాంగం అప్పులను మాఫి చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగాన్ని ప్రయివేటికరించి అన్నదాతలపై వేసే భారాన్ని మానుకోవాలన్నారు. అటవి హక్కులను గుర్తించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యాక్షుడు జేవి చలపతిరావు, మండారి డే విడ్ కూమార్, నాయకులు రాజు, భూమయ్య, వెంకట్రాంరెడ్డి, పోటు లక్ష్మీయ్య, శంకర్, పాపయ్య, పోలేబోయిన కిరణ్, నాగయ్య, సాయిరెడ్డి, సాగర్, సైదులు, ఉదయగిరి, వెంకన్న, రవి, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి

**నాగారం, ఏప్రిల్24(మనం న్యూస్):** నాగారం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పుల్లగూరి వెంకట్‌రెడ్డి ఆనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకొని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సోమవారం మృతెడుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన బొబ్బలి శివకుమార్ ప్రమాదవశాత్తు మృతి చెందగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆనంతరం శివకుమార్ సభ్యులకు తక్షణమే ఆర్థిక సహాయంగా రెండు లక్షల రూపాయాలను అందజేస్తానని అదేవిధంగా మృతుని కూతురు, కొడుకుకి ఒక్కొక్కరికి రూ. లక్షల రూపాయాల చొప్పున రూ.2లక్షల రూపాయాలు ఫిక్స్ డిపాజిట్ చేయిస్తానని అదేవిధంగా మృతుని భార్య పేరు మీద డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు కొరకు



అధికారులను ఆదేశించారు. ఆయన వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుంటకండ్ల రామచంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ గుండగాని అంబయ్యగౌడ్, మండల నాయకులు దోమల బాలమల్లు, చిప్పలపల్లి సోమయ్య, మల్లేష్, దేవరకొండ మురళి, పరమేష్, వెంకన్న, సైదులు, మహేష్ పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

**నాగారం, ఏప్రిల్ 24(మనం న్యూస్):**



తెలంగాణ రాష్ట్రంలో నాలుగు సంవత్స రాలుగా విధులు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్య దర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ సోమవారం వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు యారాల నర్సింహారెడ్డికి వేరువేరుగా వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘ నాగారం మండల అధ్యక్షులు అరుణ్ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రెగ్యులర్ చేస్తూ ఓపీఎస్ విధులు నిర్వహిస్తున్న వారిని జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలని కోరుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పోస్ట్ కార్డులు పంపినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యదర్శులు శోభన్, వీరేందర్, భవాణి, శ్రీను, సతీష్, వెంకటేష్, జిందగిరి, సంతోష్, శివ, అంబేద్కర్, గోపి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందజేత

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్24(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలం వేల్పుచర్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన సంపతి ఆనంద్ ఇల్లు అకాల వర్షాల కారణంగా రేకులు ఈదురుగాలికి కొట్టుకపోయాయి. తాత్కాలికంగా తాటికమ్మలు వేసుకున్నారు. వారి కుటుంబ పరిస్థితిని తెలుసుకొని తుంగతుర్తి బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య కుటుంబ సభ్యులకు రేకుల ఖర్చుల నిమిత్తం రూ. 5000/- ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు కూర శంకర్, ఆంగోతు శ్రీనివాస్, వేముల సత్తయ్య, కొండ సోమయ్య, సుభాష్‌రెడ్డి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నాగారం, ఏప్రిల్24(మనం న్యూస్):** మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామంలో నాగారం గ్రామీణ ఆగ్రో ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఎఫ్.పి.ఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుకొని మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని నిల్వ ఉంచకుండా రోజువారీగా కాంటాలు వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ వైస్ ఛైర్మన్ యారాల రాంరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కళ్లెట్లపల్లి ఉప్పలయ్య, చిల్లర చంద్రమౌళి, మండల నాయకులు కూరం వెంకన్న, తరాల ఆంజనేయులు, సర్పంచ్ ధరావత్ గణేష్, ఎఫ్‌సిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కొడవకంటి వెంకన్న, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 24(మనం న్యూస్):** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీర ప్రసాద్‌యాదవ్‌లు అన్నారు. సోమవారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సాగర్ల బుచ్చయ్య, ఉపసర్పంచ్ శనిగారపు సుశీల, సత్తయ్య, రైతు కోఆర్డినేటర్ గుండె ఈశ్వర్, గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల నర్సయ్య, ఏపీఎం మల్లేష్, సీసీ సుధాకర్, వార్డు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ నుంచి తొలగింపు

**పెన్‌పహాడ్, ఏప్రిల్24(మనం న్యూస్):** పెన్‌పహాడ్ మండల ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి పదవి నుంచి చెర్వుపల్లి నాగేశ్వర్‌రావును తొలగించినట్లు ప్రెస్‌క్లబ్ కమిటీ అధ్యక్షుడు ఒగ్గు సోమన్నతెలిపారు. ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షుడు ధనియాకుల వెంకటేశ్వర్లు ఆదేశానుసారం సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల ప్రెస్‌క్లబ్ కమిటీ సమావేశంలో సభ్యులు చేసిన ఏకగ్రీవ తీర్మానం చేశారు. నాగేశ్వర్‌రావు తన స్వార్థం కోసం ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి పదవిని అడ్డుపెట్టుకొని మండలంలో విస్తృతంగా తిరుగుతూ దిగజారుడు కార్యకళాపాలు అనుసరిస్తూ మండల ప్రెస్‌క్లబ్ కమిటీ పరువు ప్రతిష్ఠలు భంగం కలిగించు విధంగా వ్యవహరిస్తున్నందున అతడిని తొలగించడం జరిగిందన్నారు. ప్రెస్‌క్లబ్ కమిటీ గౌరవ సలహాదారుడు చలిగంటి పుల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో కమిటి కార్యవర్గ సభ్యులు పాలకూరి రవి, బొల్లికొండ వీరస్వామి, మీసాల నాగయ్య, కొలిపాక వంశీకృష్ణ, చట్టు వెంకటేశ్వర్లు, మచ్చ మహేష్, నన్నే పంగ్ నవీన్, కిర్తి, యలమంచయ్య పాల్గొన్నారు.

## 23వ వార్డులో కంటివెలుగు ప్రారంభం



**హుజూర్‌నగర్, ఏప్రిల్ 24, మనం న్యూస్:** సోమవారం మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు ఎస్ఎస్పీ క్యాంపు స్కూల్‌లో కంటి వెలుగు శిబిరాన్ని కౌన్సిలర్ జక్కుల వీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ కంటి వెలుగు ద్వారా 8సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఎటువంటి దృష్టిలోపం ఉన్న ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు శస్త్రచికిత్స, కళ్ళా అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వార్డుల వారిగా నిర్వహిస్తున్న కంటివెలుగు శిభిరాల్లో దృష్టిలోపం ఉన్న ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యతిపతిరావు, ఆరోగ్యసిబ్బంది, పాల్గొన్నారు.

## జిల్లా టార్గెట్‌బాల్ సెక్రటరీగా నగేష్‌నాయక్

**గరిడేపల్లి,ఏప్రిల్24,మనంన్యూస్:** సూర్యపేట జిల్లా టార్గెట్‌బాల్ సెక్రటరీగా మండలంలోని గారకుంటతండాకు చెందిన గుగులోత్ నగేష్‌నాయక్ ఎన్నికైనట్లు తెలంగాణ టార్గెట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వినోద్‌కుమార్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ రేవంత్ ఉత్తర్వులు జారీ చేశారు. గిరిజనతండాలో పుట్టి టార్గెట్‌బాల్‌లో వివిధ రాష్ట్రాలు, దేశాల్లో రాణిస్తూ జిల్లా సెక్రటరీగా ఎన్నికైనందున నగేష్‌ను పలువురు అభినందించారు.



# రైతుల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలి

### – బీఎస్పీ మండల అధ్యక్షులు నూకల గోపాలస్వామి యాదవ్



**అనంతగిరి, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** మండల పరిధిలోని అమీనాబాద్,చనుపల్లి,గోండ్రియాల,శాంతినగర్ గ్రామాలలో నిన్న రాత్రి కురిసిన వడగండ్ల వర్షం కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను, ధాన్యం రాశులను అనంతగిరి మండల బీఎస్పీ అధ్యక్షుడు నూకల గోపాలస్వామి యాదవ్ సోమవారం పరిశీలించి రైతుల యొక్క కష్టాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతే రాజు అని చెప్పుకుంటూ ఐకెపి సెంటర్లు పెట్టడంలో నిర్లక్ష్యం చేయటం వల్లనే రైతులు ధాన్యాన్ని రాశులు కోసుకొని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కోసం ఎదురు చూసుకుంటున్న సమయంలో అకాల వర్షానికి పంట తడవడం వలన రైతులు నష్టానికి గురయ్యారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తడిసిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి రైతులని ఆదుకోకపోతే బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు పూర్తి మద్దతుగా ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు.ఇప్పటి వరకు ఐకెపీ నిర్వాహకులు రోజుకు కేవలం ఒక లారీ వడ్లు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు.మిగిలిన వడ్లు కొనుగోలుకు ఎంత సమయం తీసుకుంటారో ప్రభుత్వం చెప్పాలని, ఐకేపీ కేంద్రాలను చాలా ఆలస్యంగా ప్రారంభించడంతో పాటు ఐకేపీ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఈరోజు ఈ దుస్థితి ఏర్పడింది అని వ్యాఖ్యానించారు,వెంటనే ప్రభుత్వం ఐకేపీ కేంద్రాల వద్ద ఉన్న ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వాడకొప్పుల సత్యనారాయణ ,బీరప్ప గౌడ్, లింగారెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాల ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే



**పాలకీడు,ఏప్రిల్24,మనంన్యూస్:** మండల పరిధిలోని బొత్తలపాలెం గ్రామంలో సోమవారం అంగన్‌వాడి కేంద్రాల ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా వైస్ ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్‌రావు, సర్పంచ్ బోగాల వీరారెడ్డి, పంచాయితీ కార్యదర్శి బాబు హాజరై వారిని అభినందించి మాట్లాడుతూ... కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో వ్యయప్రయాసలకు వచ్చి అంగన్‌వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారంతో పాటు ప్రీ స్కూల్ పిల్లలకి గణిత భావనలు, కథలు కబుర్లు, పాటలు తదితర అంశాల ద్వారా వారి మీద వికాసాన్ని పెంపొందించుటకు కృషి జరుతుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 6సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరిని అంగన్వాడీ కేంద్రాలకు పంపించి అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచరుల దేవరకొండ జానకమ్మ, సింగిరికొండ ప్రేమలత, ఆయా ఎల్లమ్మ, ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మే డేను విజయవంతం చేయాలి

### – ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి యరగాని నాగన్న



**హుజూర్‌నగర్,ఏప్రిల్24,మనంన్యూస్:** మే 1న జరిగే మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి యరగాని నాగన్న పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరాభవన్‌లో ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఈ కార్యక్రమానికి మాజీ టీపీసీసీఅధ్యక్షులు, నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఉత్తమ్‌పద్మావతి పాల్గొంటున్నారని, కావున ఐఎన్‌టీయూసీ అనుబంధ సంఘాలు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, యూత్‌కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొని మే డే ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, ఐఎన్‌టీయూసీ నాయకులు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావన్‌కుమార్, దొంగరి వెంకటేశ్వర్లు, గల్లా వెంకటేశ్వర్లు, జక్కుల మల్లయ్య,బెల్లంకొండ గుర్వయ్య,కుక్కడపు మహేష్, చింతకాయల రాము, రామూర్తి, క రుణాకర్‌రెడ్డి, రామరాజు, రాము, సైదానాయక్, జానయ్య,ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి



**గరిడేపల్లి,ఏప్రిల్24,మనంన్యూస్:** గ్రామపంచాయితీ కార్యాలయాల్లో జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా పనిచేస్తున్నవారిని రెగ్యులర్ చేయాలని కోరుతూ సోమవారం ముఖ్యమంత్రికి పోస్టుకార్డులు పంపే కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో జరుగుతున్న ప్రతి అభివృద్ధిపనిలో పంచాయితీ కార్యదర్శుల సేవలు ఉన్నాయని జూనియర్ పంచాయితీ కార్యదర్శుల ప్రోభియేషన్ కాలం 4సంవత్సరాలు పూర్తి అయినందున తక్షణమే ప్రభుత్వం తమ సేవలను గుర్తించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు సైదా, శివకుమార్, బాలాజీ, సాయిబాబా,శ్రీనివాస్, నాగేంద్రబాబు, వినోద్, రమ్య, సుమిత్ర, రేణుక,జానకమ్మలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల బలోపేతం కృషి చేయాలి: సర్పంచి రవి



**చింతపల్లి ఏప్రియల్ 24(మనం న్యూస్):** అంగన్వాడీ కేంద్రాల బలోపేతం కృషి టీచర్లలందరూ కృషి చేయాలనివర్కాల గ్రామ సర్పంచి వింజమూరి రవి అన్నారు. చింతపల్లి మండలం వర్కాల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం ఈసీసీఈ(వార్షికోత్సవం) సందర్భంగా వ్యాసరచన పోటీలు జరిపారు. ఈ మేరకు విద్యార్థులుతనదైన శైలీలో వివిధ రకాల ఆకృతిలో బొమ్మలు గీశారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందించారుఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ సుగుణ, టీచర్లు వసంత, పుణ్యాలు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని కొనుగోలు చేయాలని భాజపా ఆధ్వర్యంలో ఆందోళన

### రైతాంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



**చింతపల్లి ఏప్రియల్ 24(మనం న్యూస్):** రైతు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ చింతపల్లి మండల కేంద్రంలో భాజపా అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కల్యాణ్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ......చింతపల్లి మండల కేంద్రంలో ఈ నెల 21న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రోజులు గడుస్తున్న అధికారులు ధాన్యాం నిల్వలను కొనుగోలు చేయకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కొనుగోలు విషయంలో మిల్లర్లుఅధికారులు కుమ్మకై రైతు పండించిన ధాన్యంలో తాలు పేరుతో నరకయాతనకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో భాజపా నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వినోద్ రాథోడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపిడి అనిల్ రెడ్డి, సముద్రాల నగేష్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాధరి జంగయ్య, మండల ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్యాదవ్, కార్యదర్శి నాదిరి సత్యం పాల్గొన్నారు.

## మే 1న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చింతపల్లి ఏప్రియల్ 24(మనం న్యూస్):** చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్) జిల్లా పరిషత్ పాఠశాలకుచెందిన 2002 విద్యా సంవత్సరం విద్యార్థులు మే 1న జయా గార్డెన్స్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంనునిర్వహించుటకు సోమవారం విద్యార్థులు తెలిపారు. ఈ మేరకు విద్యార్థులందరూ బాధ్యతాయుతంగా పాల్గొనిపదవ తరగతిలో ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరవేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కార్యక్రమానికి ఆనాటి ఉపాధ్యాయులు(గురువులు) హజరుకానున్న నేపథ్యంలో విద్యార్థులంతా క్రమశిక్షణతో వ్యవరించి సమ్మేళకార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవాల్సిన అవసరం ఉంది.



## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**చింతపల్లి ఏప్రియల్ 24(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడుకొండ్ల రిజర్వాయిర్‌లో పని చేస్తున్న కార్మికులుసోమవారం ఆందోళన చేపట్టారు. ఈ మేరకు పలువురు కార్మికులు మాట్లాడుతూ.....ఔట్ సోర్సింగ్ కార్మికులనుకనీస వేతనాలు పెంచి, జీవో నంబర్ 14, 60 హెండబ్ల్యూస్‌లో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎంతోకాలంగా చాలిచాలని వేతనాలతో పని చేస్తూ......తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోయ్యారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయంలో కార్మికులను గుర్తించి వెంటనే క్రమబద్ధీకరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. హైదరాబాద్(ఖైరతాబాద్) జలమండలి కేంద్రంలో నెలసరి వేతనాలు పెంచేందుకు త్వరలోనే ఫిర్యాదే చేస్తామని కార్మికులు తెలిపారు. సమస్యలు పరిష్కారించకపోతే త్వరలోనే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామనివారు హెచ్చరించారు. ఈ ఆందోళనలో అల్వాల జైపాల్, పాలకూర్ల శంకర్, జిట్ట జగన్, ఇద్దయ్య, జంగయ్య, రవి సాయిరాం, విష్ణు, కళమ్మ, లలిత, సుమలత, పడకంటి గణేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

## 23 వేల ఆర్టిజన్ విద్యుత్ ఉద్యోగులపై ప్రభుత్వం తీవ్ర బలప్రయోగం చేస్తోంది

### – బీఎస్పీ రాష్ట్ర ఈసీ నెంబర్ కొండ భీమయ్య గౌడ్



**కోదాడ, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** కోదాడ పట్టణంలోని పిల్లుట్ల శ్రీనివాస్ నివాసంలో విద్యుత్ ఆర్టిజన్ల సమ్మెకు సంఘీభావంగా బి ఎస్పి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఈసి మెంబర్ కొండా భీమయ్యగౌడ్ పాల్గొని మాట్లాడుతూ మూడు రోజులుగా పోలీసులచేత అరెస్టు చేయిస్తూ,భయాందోళనలకు గురి చేస్తున్నారు.ఒప్పంద కార్మికులను ఆర్టిజన్ కార్మికులుగా మార్చి వదిలేశారు.వారికి కనీస వేతనం, ఉద్యోగ భద్రత లేకుండా పోయింది.విద్యుత్ సంస్థల్లో పోల్ ఎక్కుతూ,సబ్ స్టేషన్లు మేనేజ్ చేస్తూ,అనేక పనులు చేస్తున్నా ఆర్టిజన్లను బానిసలుగా చూస్తున్నారు.నేటికీ 1948 నాటి రూల్స్ అనుసరించడాన్ని నిరసిస్తూ, సమ్మెకు పిలుపునిస్తే అరెస్ట్ చేస్తున్నారు అని అన్నారు. ఆర్టిజన్ల సమ్మెకు బిఎస్పి మద్దతు ఉంటుందని తెలిపారు.సమ్మె చేసిన వారిని అరెస్ట్ చేయొద్దని పోలీసులకు విజ్ఞప్తి,యూనిఫాం,వైద్య సౌకర్యాలు కల్పించడం లేదు,కనీసం గుర్తింపు కార్డులు కూడా ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారు,వీరికి బిఎస్పి అండగా ఉంటుందని తెలిపారు.ఇందిరా క్రాంతి,జాతీయ ఉపాధి పథకం ఉద్యోగులకు కూడా కనీస వేతనం అందించాలి.టీఎస్పీఎస్సీ లీకేజీ కేసును సిబిఐ కి అప్పగించాలి. అసలైన దోషులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.శ్రీశైలం అగ్ని ప్రమాదం లో చనిపోయిన వారి వివరాలు ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు.జూనియర్ లైన్ మెన్, కానిస్టేబుల్ మరియు జూనియర్ అసిస్టెంట్ పరీక్షలు ఒకే రోజు ఎలా నిర్వహిస్తారు.వెంటనే ఆ పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి తమకు సంబంధించిన వ్యక్తులను ఉన్నత పదవుల్లో ఉంచి కార్మికులున దోచుకుంటున్నారని తెలిపారు. విద్యుత్ సంస్థలు నష్టాల్లో కూరుకుపోవడానికి ముఖ్యమంత్రి నిరంకుశ విధానాలు కారణం,ఉద్యోగులపై కాదు,ఎస్మా కేసు ముఖ్యమంత్రి పై ప్రయోగించాలి,విఓఏ లకు కేవలం 3900 గౌరవ వేతనం ఇచ్చి వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారు అని అన్నారు.అన్ని రకాల పనులు చేయుంచుకుంటూ కనీస వేతనం ఇవ్వడం లేదు అని అన్నారు.

## 28న నిరుద్యోగుల నిరసన ర్యాలీని జయప్రదం చేయాలి

### – యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్



**హాలియా, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** మాజీ మంత్రివర్యులు జానారెడ్డి గారి క్యాంప్ ఆఫీస్ లో జరిగిన యువజన కాంగ్రెస్ జిల్లా సమిక్ష సమావేశంలో ఈనెల 28న నల్లగొండ జిల్లా కేంద్రంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రాగణంలో జరిగే నిరుద్యోగుల నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగుల పొట్టను కొట్టిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని ప్రభుత్వం పై మండిపడ్డారు. ఇవాళ పోటి పరీక్షలు ప్రతి ఒక్కటి ఎంట్రెన్స్ పరీక్షలు నడుస్తున్న అన్ని పేపర్లు లికేజ్ కావడం వల్ల విద్యార్థులు కూడా నష్టపోతున్నారని అన్నారు. అదేవిధంగా యూత్ జూడో– బూత్ జూడో ఈనెల 30న ప్రతి నియోజకవర్గం లో యువజన కాంగ్రెస్ నాయకులు పూర్తిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దెపావత్ శివాజీ నాయక్ నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల సైదులు, నల్లగొండ పట్టణ అధ్యక్షులు గోలి నాగరాజు, సహాయ కార్యదర్శి గుర్రం అమరేందర్ రెడ్డి, గుర్రంపోడు మండల అధ్యక్షులు జగదీష్ రెడ్డి, పృథ్వి రెడ్డి ,శ్రీనివాస్ ,రాజశేఖర్ యాదవ్ , చందు,రాజశేఖర్ రెడ్డి ,కురకుల శీను, ఉదయ్,₹ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభ

### – నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

**హాలియా, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ శాసనసభ్యులు శ్రీ నోముల భగత్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఈ నెల మంగళవారం ఈనెల 25న హాలియా పట్టణం, లక్ష్మీ నరసింహ గార్డెన్ లో నాగార్జునసాగర్ నియోజకవర్గ ' బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభ' ఉదయం 10.00 గంటలకు కలదు.కావున అందరూ ఈ విషయాన్ని గమనించి మీ గ్రామపంచాయతీల్లో, మున్సిపల్ వార్డులలో 25/04/2023 న ఉదయం 8.00 గంటలకే బి.ఆర్.ఎస్ పార్టీ జెండాని ఆవిష్కరించిర్యాలీగా సభకు రావాల్సిందిగా కోరుతున్నాము.కావున నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, మార్కెట్ చైర్మన్లు మరియు డైరెక్టర్లు, పీఏసీఎస్ చైర్మన్లు మరియు డైరెక్టర్లు, అన్ని మండలాల రైతుబంధు కన్వీనర్లు మరియు సభ్యులు, అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు, మండలాల అనుబంధ కమిటీ బీఆర్ఎస్వీ నాయకులు (యువజన,మహిళా,బిసి,ఎస్సి, ఎస్టీ రైతు)అధ్యక్షులు, కమిటీ సభ్యులు, మరియు ముఖ్య నాయకులు, మున్సిపాలిటీల పరిధిలోని పార్టీ చైర్మన్లు మరియు కౌన్సిలర్లు, టౌన్ పార్టీ అధ్యక్షులు కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

## విద్యుత్ ఘాతంతో నాలుగు గేదెలు మృతి

**అనంతగిరి, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** విద్యుత్ ఘాతంతో నాలుగు గేదెలు మృతి చెందిన సంఘటన మండలంలో జరిగింది వసంతపురం ఆవాస గ్రామం తెలబండ తండ లో ధరావత్ కోక్య మూడు గేదెలు భూక్య రామ ఒక గేదె విద్యుత్ షాక్ తో మరణించాయని ఆ గేదెల యజమానులు తెలిపారు వారు తెలిపిన వివరాల ప్రకారం రోజు ప్రకారం గేదెలను మేత కోసం వెళ్లగా గత రెండు రోజులుగా గాలి దుమ్ము వర్షం కురుస్తున్న సందర్భంలో కరెంటు వైర్లు తెగినట్లు మేత మెస్తున్న క్రమంలో విద్యుత్ ప్రమాదం జరిగిందని తెలిపారు అదేవిధంగా విద్యుత్ స్తంభానికి స్తంబానికి ఎక్కువ దూరం గా ఉండటం వలన వైర్లు తెగినాయని ఇందులో అధికారుల నిర్లక్ష్యం కూడా ఉందని ఆరోపిస్తున్నారు వీటి విలువ సుమారు రెండు లక్షల రూపాయలు ఉంటుంది. అధికారులు స్పందించి నష్టపరిహారం అందించే విధంగా సహకరించాలని బాధితులు కోరారు

# కోర్టు భవన నిర్మాణానికి రూ. 25 కోట్ల నిధులు మంజూరు

## – త్వరలో నిర్మాణ పనులను ప్రారంభిస్తాం

## – ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్




**కోదాడ, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** కోదాడ కోర్టును అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.సోమవారం కోదాడ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కోదాడ నియోజకవర్గ ప్రజలు దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న కోర్టు నూతన భవనాన్ని త్వరలో నిర్మిస్తున్నామని ఆయన అన్నారు.25కోట్ల రూపాయల తో నాలుగు సముదాయాల కోర్టు బిల్డింగ్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాంక్షన్ చేసిందని తెలిపారు.500 పై కేసులు కలిగివున్నాం మన కోదాడ కోర్టుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది అని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 59 కోర్ట్ లకు ప్రతిపాదనలో కోదాడ ఉండటం శుభపరిణామమని ఆయన అన్నారు.జాతీయ రహదారిపై ఉన్న కోదాడ పట్టానికి కోర్టు బిల్డింగ్ ని కావాలని కోరడంతో నూతన బిల్డింగ్ ఏర్పాటు చేయడం శుభపరిణామం ఆయన తెలిపారు. త్వరలోనే కోర్డు బిల్డింగ్ నిర్మాణం చేపడతామని ఆయన అన్నారు.కోదాడ లో జిల్లా అదనపు కోర్టు తీసుకురావాడిని నావంతుగా ప్రయత్నం చేస్తానాని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని నాగార్జున,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గాలి శ్రీనివాస్ నాయుడు,ప్రధాన కార్యదర్శి సాధు శరత్ బాబు,జాయింట్ సెక్రటరీ సీతారామరాజు,కార్యవర్గ సభ్యులు శ్రీధర్,చలం,సీనియర్ న్యాయవాదులు వేజెళ్ల రంగారావు,గట్ల నర్సింహ రావు,ఈదుల కృష్ణయ్య,బండారు రమేష్,దావీదు,బండి వీరభద్ర రావు,మంద వెంకటేశ్వర్లు,కంచర్ల శరత్ కుమార్,నాగుల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే భగత్



**హాలియా, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** .హాలియాలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 3.3 కోట్ల రూపాయలతో ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేసే పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నోముల భగత్. ఈ కార్యక్రమం లో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దలు, మున్సిపల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, మార్కెట్ చైర్మన్ జవాజి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు, కౌన్సిలర్లు నల్లబోతు వెంకటేష్,ప్రసాద్ నాయక్,పిల్లి ఆంజనేయులు,కో ఆప్షన్ నెంబర్ చాపల సైదులు, యాత్ అధ్యక్షుడు సైదాచారి, వార్డు అధ్యక్షుడు రావులపాటి ఎల్లయ్య,జింకల హరిప్రసాద్, పెరుమాళ్ళ రాంబాబు, హెల్త్ ఇంజనీర్ డిపార్ట్మెంట్ డీఈ, వైద్యధికారులు,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలి..

**బీబీనగర్, ఎప్రిల్ 24 (మనం న్యూస్) :** భువనగిరి జిల్లా కేంద్రంలో మంగళవారం(నేడు) నిర్వహించనున్న బీఆర్ఎస్ భువనగిరి నియోజకవర్గం స్థాయి ప్లీనరీ సమావేశానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాలు పండుగ వాతావరణంలో జెండా ఆవిష్కరణ చేసుకోవాలని కోరారు. అనంతరం భువనగిరిలో జరిగే ప్లీనరీ సమావేశానికి తరలిరావాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, సర్పంచుల పోరం అధ్యక్షులు మంచాల రవికుమార్, బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు నారగోని మహేష్ గౌడ్, బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బింగి శ్రీనివాస్, నాయకులు దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి, జక్కి నరసింహ, పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి..

## – సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం..



**చండూర్, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** మే ఒకటో తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో వాడవాడనా జెండా పండుగ వాతావరణంతో కార్మిక కర్షక కూలీల ఐక్యతతో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు సోమవారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం చిట్టి మల్ల లింగయ్య అధ్యక్షతనఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కొట్లాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ వ్యవస్థలకు కొమ్ముగాసే విధంగా బిజెపి ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నాదని మండిపడ్డారు . మోడీ రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగానికి విరుద్ధంగా పేద ప్రజలపై నిత్యవసర వస్తువుల ధరలు వారానికోసారి పెంచుతూ కార్మిక కర్షకుల పైన భారం మోపే డీజిల్ పెట్రోల్ గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలు పెంచి వారి నడ్డి విరుస్తున్నదని అన్నారు . కేంద్ర ప్రభుత్వం పాలన కాకులకు కొట్టి గద్దలకు వేసిన చందంగా కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడుదారులకు కొమ్ముకాస్తూ ఆదాని అంబానీ ఆస్తులను పెంచి వారి ఆస్తుల రక్షణ కోసం చట్టాలను తెస్తున్నారని పేర్కొన్నారు . అమెరికా దేశంలోని చికాగో నగరాన వేలాదిమంది రక్తపు మడుగులో ముంచిన జెండా నే ఈ ఎర్ర జెండా అని ఈ ఎర్రజెండా పేద ప్రజల అండగా నిలబడుతుందని అన్యాలకు అక్రమాలకు దోపిడీలకు వ్యతిరేకంగా పోరాడుతూ నాటి నైజాం , ఇస్నూరు దొరలకు , వ్యతిరేకంగా పోరాడి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన గణ చరిత్ర ఎర్రజెండాకే దక్కిందని అన్నారు. తడిచిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలనిరాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాంటి ఎర్రజెండా పక్షాన ఎంతోమంది కార్మికులు కర్షకుల అమరవీరుల ఆశయాల కోసం రానున్న రోజుల్లో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మోగుదల వెంకటేశం, సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, సిపిఎం మండల కమిటీ సభ్యులుచిట్టి మల్ల లింగయ్య,కొత్తపల్లి నరసింహతదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

## – ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నకిరేకల్, ఏప్రిల్ 24 (మనం న్యూస్):** మన ఊరు మన బడి పథకంతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పాఠశాలలను బలోపేతం చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సోమవారం నకిరేకల్ మండలం నోముల గ్రామంలోని ప్రభుత్వ మండల ప్రాథమిక పాఠశాల మరియు నకిరేకల్ పట్టణంలోని మండల ప్రాథమిక (బాలికల) పాఠశాల మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.50 లక్షలతో మౌలిక వసతుల బలోపేత పనుల ప్రారంబోత్సవానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారు హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ....... తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యా రంగ రక్షణకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి పేద మధ్య తరగతి వర్గాల పిల్లలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందన్నారు అని ఆయన తెలిపారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు మన ఊరు మన బడి పథకం తో ఇంగ్లీష్ మీడియం విద్యతో పాటు మౌలిక సదుపాయాలు అదనపు తరగతి గదులు, మంచినీటి సౌకర్యం, విద్యుత్తు మూత్రశాలలు, మరుగుదొడ్లు, కిచేన్ షెడ్లు, డైనింగ్ హాల్లు, ప్రహరీ గోడలు, డిజిటల్ క్లాస్ రూమ్స్ ల ఏర్పాటుకోసం లక్షల బడ్జెట్ను పాఠశాల విద్యా కమిటీ ఖాతాల్లో జమ చేసింది అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పడకేసిన పారిశుధ్యం – సకల రోగాలకు రహదారి



**నాగార్జునసాగర్, ఏప్రిల్ 24 (మనం న్యూస్) :** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీ ప్రధాన రహదారుల్లో పాదాచార్లకు ద్విచక్ర వాహనాలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఈ ప్రధాన రహదారి మురికితో నిండి చెరువులా దర్శనమిస్తున్నది.వివరాల్లోకి వెళితే నందికొండ మున్సిపాలిటీ హీల్ కాలనీ లోని గౌతమ బాలవిహార్ పక్కన ఉన్న రహదారి పరిస్థితి మరీ దుర్భరంగా మారింది. ఇండ్ల నుంచి వచ్చే వాడుకనీరు, డ్రైనేజీ నీరు పక్కనే ఉన్న మంచినీటి పైపులు తుప్పు పట్టి త్రాగు నీరు మురుగునీరు రెండు కలిసి నీరు కలుషితమవుతుంది. ఇందువల్ల అనేక రకాల రోగాలకు రహదారిగా మారింది అని చెప్పవచ్చు . డ్రైనేజీ మాన్ హోల్ లో నీరు వెళ్లడానికి దారి లేకపోవడంతో రహదారి గుండా మురుగునీరు ప్రవహిస్తుంది. దీంతో తారు రోడ్డు పూర్తిగా పాడైపోయింది. బురదమయమై పందులు దొర్లాడుతూ కంపు కొడుతుందంటూ స్థానికులు వాపోతున్నారు. ఇది ప్రధాన రహదారి కావడంతో అటు పాదాచారులకు, ఇటు వాహన చోదకులకులకు ఇబ్బందిగా మారింది సంబంధిత అధికారులకు అనేకసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటంలేదని కాలనీ వాసులు వాపోతున్నారు. మురుగు పేరుకుపోవడంతో దోమలు ప్రబలి అంటువ్యాధులకు గురయ్యే ప్రమాదముందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటి అధికారులు స్పందించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని ఈ ప్రాంతంలో మురుగునీరు లేకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

